# ఉపాధి హామీ పథకంపై ప్రజా వేదిక

**-4.92లక్షల రికవరీకి ఆదేశం**

**-హాజరయిన జిల్లా పథక సంచాలకులు మద్దిలేటి**

గాలివీడు.డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులపై పథకం సంచాలకులు మద్దిలేటి తమ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అదనపు పథక సంచాలకులు రవికుమార్ ఎండివో శేఖర్‌నాయక్ ఆద్వర్యంలో సామాజిక తనికీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోసిల్ ఆడిట్ సిబ్బంది రూపొందించిన సామాజిక తనిఖీ నివేదికపై సమీక్ష నిర్వహించారు. గాలివీడు మండలంలో రెండు ఆర్థిక సంవత్సరాలుకు రూ.2.63 లక్షల రికవరీకి ఆదేశించారు. ప్రతి పనికి సమాచారం తెలిపే బోర్డులు 15 రోజులలోపే ఏర్పాటు చేయాలని లేనిచో రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 28 డిసెంబర్ 2022


## ట్యాబ్‌లు పంపిణి చేసిన డీఈవో రాఘవరెడ్డి



రాయచోటి అర్బన్.డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాయచోటి మండలం మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ట్యాబ్‌లు ఉపయోగించుకుని విద్యార్థులు చక్కగా చదువుకో వాలని రాఘవరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అద్యక్షుడు పోలు సుబ్బారెడ్డి, ఎండివో మల్‌రెడ్డి, ప్రధానోపాద్యాయులు నాగమణిరెడ్డి, ఉపాద్యా యులు శివారెడ్డి, శివశంకర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్.... వృద్ధుల్లో టెన్షన్!



రాయచోటి.డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల్లో ఒకటైన సామాజిక పెన్షన్‌లు అందుకుంటున్న వృద్దులను పలు కారణాలతో కొన్ని పెన్షన్‌ల తొలగింపు చేపట్టడంతో వృద్దుల్లో టెన్షన్ మొదలయింది. దీంతో వృద్దులు సచివాలయం చుట్టూ చెక్క ర్లు కొడుతున్నారు. ప్రజా ప్రతినిధులుకు ఈ వ్యవహారం తలనొప్పిగా మారింది. అర్హత ఉన్నవారికి పెన్షన్ అందించాల్సిందే అనర్హులతకు పెన్షన్ తొలగించాల్సిందే అని ప్రభుత్వం తాజాగా నోటీస్‌లు జరీ చేసింది. అనర్హులను ఈ రోజు నిర్ధారించారంటే ఇన్ని రోజులు ఈ అధికారులు ఏం చేస్తున్నారు. అర్థం కావడం లేదని ప్రజలు అంటు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సామాజిక పెన్షన్‌లకు సంబందించి అనర్హులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున కసరత్తు ప్రారంభించింది. వివిధ సామాజిక పెన్షన్‌లు పొందేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు బిన్నంగా ఉన్నాయి. లబ్దిదారుల జాబితాలలో అనర్హులైన వారిని గుర్తించి సచివాలయ సిబ్బంది నోటీస్‌లు జారీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం కొట్టుమిట్టాడుతున్న నేపద్యంలో సామా జిక పెన్షన్‌ల భారం తగ్గించుకునేందుకు సన్నాహాలు చేస్తుంది. గత పదేళ్లలో పెన్షన్‌ల భారీగా పెరుగుతూ వచ్చాయి. వీటిని ఏదో రకం గా వడపోసి సంఖ్య తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సామా జిక పెన్షన్‌లు పొందడానికి ప్రభుత్వం ఆరు రకాల నిబందనలు విధించి నిబందనలుకు భిన్నంగా అనర్హులు ఉంటే వారిని గుర్తించి నోటీస్‌లు జారీ చేశారు. ప్రతి నెల 300 యూనిట్‌లు విద్యుత్ వాడకం ఉన్న నాలుగు చక్రాల వాహనం ఉన్న ఆ కుటుంబంలో ఆదాయపు పన్ను చెల్లిస్తున్న, వెయ్యి చదరపు అడుగులు ఇల్లు ఉన్న, కుటుంబానికి మొత్తం 10 ఎకరాల పొలం ఉన్న, అటువంటి లబ్దిదారులు తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. వాలంటీర్‌లు క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించారు. అనర్హులుగా గుర్తించి లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. లబ్దిదారుల్లో అర్హులలో ఎట్టి పరిస్థితుల తొలగించే ప్రశ్నలేదని జిల్లా గ్రామీణ అభివృద్ది సంస్థ తెలియజేస్తుంది. నోటీస్‌లు అందుకున్న వారి పెన్షన్‌ల వెంటనే తొలగించారని జనవరి నెలలో కూడా పెన్షన్‌ల పంపిణీ చేస్తారని తెలిపారు. అయితే విచారణ అనంతరం ప్రభుత్వం మార్గదర్శక అనుగుణంగా లేని పెన్షన్‌ల మాత్రం తొలగిస్తారని చెప్పారు. నోటీస్‌లు అందుకున్న లబ్దిదారులు పెన్షన్‌లు పొందేందుకు అర్హతలు ఉంటే ధ్రువపత్రాలు చూపించి సమీప సచివాలయాల్లో అప్లోడ్ చేయించుకోవాలని సూచించారు. అలాంటి దరఖాస్తులను సంబందిత ఎండీవో వాళ్లు, మున్సిపల్ కమీషనర్‌లు, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెలకు 75 రూపాయల పెన్షన్ మాత్రం వచ్చేది. అది కూడా రెండు నెలలను మూడు నెలలకు ఇచ్చేవారు. దానికోసం కూడా కార్యాలయాలు చుట్టు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నా అనంతరం ఆ పెన్షన్ 225 రూపాయలకు పెండమే కాకుండా ప్రతి నెలా ఒకటో తేదీ ఇచ్చేలా ఏర్పాటు చేశారు. అనంతరం ఆ పెన్షన్ క్రమేపి 1000 రూపాయల పెంచారు. మరల ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు హయాంలో చాలా మందికి పెన్షన్ తొలగించారు. జన్మభూమి కమిటీల సిఫార్సులతో అనర్హులు కూడా పెన్షన్ అందాయి. ఎన్నికల సమయంలో ప్రజా సంకల్ప పాదయాత్ర నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి వృద్దులకు పెన్షన్‌గా 2000 అందజేస్తామని క్రమేపి ఆ మెత్తాన్ని 3000 వరకు పెంచుతానని ప్రకటించారు. దీంతో ఉలిక్కిపడ్డ టీడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ ఒక్కసారిగా రెండు వేలు చేసింది. ప్రస్తుతం జనవరి నుంచి 2750 రూపాయల పెన్షన్ అందించనున్నారు. ఖచ్చితమైన పేమెంట్‌తో వృద్దులు ప్రతి నెలా ఒకటో తేదీ కోసం ఎదురు చూస్తుంటారు. చాలా చోట్ల పెన్షన్‌లు అనర్హులు తీసుకుంటున్నారు. అధికారులు వెరిఫికేషన్ ప్రారంభించడంతో పలు వాస్తవాలు బయటకు వస్తున్నాయి. ఎక్కడ చూసినా వృద్దులు సచివాలయాలకు బారులు తీరుతున్నారు. కొందరు ఏకంగా రాజకీయ నాయకులుపై ఒత్తిడి పెంచారు. ఏదేమైనా అనర్హులు పెన్షన్ తొలగించాల్సిందే. అలాగే అర్హుల పెన్షన్ కచ్చితంగా అందాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఓటు బ్యాంక్ రాజకీయాలతో సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని అందరికి తెలిసింది. ఈ పరిణామంపై ప్రతిపక్షం దుమ్మెత్తి పోస్తుండగా అధికారపక్షం ఆత్మ రక్షణలో పడింది.

# మదనపల్లెలో యువకుడు దారుణహత్య

**మొండెం నుంచి తలను వేరుచేసిన ప్రత్యర్థులు**

**హత్యాస్థలంలో కనపడని తల**

**ప్రత్యర్థులు హత్య చేశారని బాధితులు ఆరోపణ**

**డివిజన్‌లో సంచలనం సృష్టించిన హత్యా ఘటన**



మదనపల్లెక్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

మదనపల్లె సమీపంలో ఓ యువకున్ని అతి కిరాతకంగా హత్య చేశారు. తలనరికి మొండెం నుంచి వేరు చేశారు. హ త్యాసంఘటనా స్థలంలో తల కనపడకపోవడంతో ప్రత్య ర్థులు ఈ హత్య చేశారంటూ బాధిత కుటుంబీకులు ఆరోపిం చారు. కాగా హతుడు ప్రత్యర్థి హత్యకేసులో రెండవ ముద్దా యి. ఈ హత్యా సంఘటన మంగళవారం మదనపల్లె రెవె న్యూ డివిజన్‌లో సంచలనం సృష్టించింది. తాలూకా పోలీ సుల కథనం మేరకు నిమ్మనపల్లె మండలం రాచవేటివారి పల్లె పంచాయితీ గుండ్లబురుజు గొల్లపల్లెకు చెందిన జంగిటి వెంకటరమణ కుమారుడు జె.రమేష్ అలియాస్ రాజు(28) వాహన డ్రైవర్. ఇతని పెద్దన్న సుబ్రహ్మణ్యం బార్య రెడ్డె మ్మతో అదే ఊరికి చెందిన వెంకటరమణ కొద్ది రోజులుగా వివాహేతర సంబంధం పెట్టుకొన్నాడు. దీంతో తరచూ ఈ రెండు కుటుంబాల మద్య గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్యం రమేష్‌లు వెంకటరమణను హత్య చేసేందుకు పథకం రచించారు. ఈ క్రమంలో సోదరులు ఈ ఏడాది మే 31న బెంగుళూరుకు చెందిన రమేష్ స్నేహితుడు మంజునా థ్‌తో కలసి గ్రామానికి సమీపంలోని గెనిపత్రాళ్ళగుట్టలో వెంకటరమణను హత్య చేశారు. ఈ కేసులో రమేష్ రెండో ముద్దాయి. దీంతో వెంకటరమణ కుటుంబసభ్యులు సబ్రహ్మ ణ్య, రమేష్‌పై కక్షపెంచుకొన్నారు. కాగా సుబ్రహ్మణ్యం వీరికి బయపడి ఇటీవల ఊరు విడిచి బెంగుళూరుకు వెళ్ళిపో యాడు. అక్కడ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇంటివద్ద రమేష్, అతని రెండో అన్న మల్లికార్జునలు ఉన్నారు. అయితే సుబ్రహ్మణ్యం బెంగుళూరు లో ఉండడంతో అతన్ని హత్య చేసేందుకు వీల్లేక రమేష్‌పై కన్నేశారు. ఇతని కదిలికలపై నిఘా ఉంచి హత్యకు పథకం రచించారు. ఇదిలా ఉండగా రమేష్ సోమవారం టెంపోలో కాంక్రీటు మిల్లర్ వేసుకొని కట్టుబావి గొల్లపల్లెకు వెళ్ళాడు. అక్కడి నుంచి బంధువులు ద్విచక్రవాహనం వేసుకొని మదన పల్లెకు వచ్చాడు. పగలంతా పట్టణంలో తిరిగి సాయంత్రం ఆరుగంటల సమయంలో పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ సమీపంలో నివాసం ఉన్న సోదరి అరుణ ఇంటికి వెళ్ళాడు. అక్కడ నుంచి ద్విచక్రవాహనంలో బెంగుళూరు రోడ్డు వైపు బయలుదేరి వెళ్ళాడు. రాత్రి ఏం జరిగిందో ఏమో తెలియ దు. కానీ తాల్‌రెడ్డి గెస్ట్‌హౌస్ పక్కనున్న మామిడితోపులో హత్యకు గురై ఉండాన్ని మంగళవారం స్థానికులు గుర్తించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమం లో డిఎస్‌పి కేశప్ప, సిఐ సత్యనారాయణలు సిబ్బందితో కలసి సంఘటనా స్తలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలిం చారు. అయితే మొండెం నుంచి తల వేరు కావడంతో మృ తుడు ఎవరన్నది తెలియలేదు. పైగా తల కనబడకపో వడంతో కంగారు పడ్డారు. సంఘటనా స్థలంలో పడిఉన్న మృతుని సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం నెంబర్ ఆధారంగా గుండ్లబురుజు గొల్లపల్లెకు చెందిన రమేష్ నిర్థారణ చేసి బాధిత కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు సం ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తుపట్టారు. ఈ ఘటనతో భాదిత కుటుంబంలో విషాదం అలుముకొంది. ప్రత్యర్థులైన వెంకటరమణ (మిగతా IIవ పేజీలో)

## దేశంలోనే విద్యార్థుల సంక్షేమానికి

# జగన్ సర్కార్ ఆదర్శం

**ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి**



బోయనపల్లె హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త

విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి వైకాపా ప్రభుత్వం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి పనిచేస్తుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోయనపల్లెలోని హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగానికి ముఖ్యమంత్రి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఆకేపాటి మురళి, చొప్పా ఎల్లారెడ్డి, కె.శరత్‌కుమార్‌రాజు, ఎంపిటిసి మధుబాబు, బోయనపల్లె సర్పంచ్ రాజా, విశ్వనాథ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న

# ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డి

నందలూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త



సౌమ్యనాథ సన్నిధిలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల

నందలూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం స్వామివారిని దర్శించుకొన్నారు. ఆయన రాక సందర్భంగా ఆలయ మాజీ ఛైర్మన్ అరిగెల సౌమిత్రి, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి రామక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం యొక్క విశిష్టతను గురించి పూజారులను, ఆలయ కమిటి మాజీ ఛైర్మన్ సౌమిత్రిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయనకు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సౌమిత్రి మాట్లాడుతూ సౌమ్యనాథస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అయినప్పటి నుండి చాలా మార్పులు వస్తాయని, అభివృద్ధి అవుతుందని అందరం అనుకొన్నాం, కాని ఆలయం తిరోగమనంలోకి వెళ్లిందని సజ్జల రామక్రిష్ణారెడ్డికి తెలిపారు. దీనికి కారణం ప్రతి శనివారం ఆలయానికి స్వామివారి దర్శనం కోసం జిల్లాలోని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వేల సంఖ్యలో వస్తారని, ఇదివరకు ఆలయ కమిటి సభ్యులు వచ్చిన భక్తులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహించేవారమని, ప్రస్తుతం టిటిడివారు ఆ పథకాన్ని పూర్తిగా నిలిపివేయడం జరిగిందని, దీనివల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని రామక్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇందుకు స్పందించిన సజ్జల టిటిడి ఛైర్మన్‌తో మాట్లాడి ఆలయానికి అవసరమైన సదుపాయాలు చేకూర్చుడంలో తనవంతు కృషి చేస్తానని, సమస్యలు ఏవైనా ఉంటే లిఖితపూర్వకంగా తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మెంబర్ గడికోట సుబ్బారెడ్డి, రాజంపేట మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, నియోజకవర్గ బిసి సెల్ సంఘం అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, అరిగె మణి, అరిగె హరిబాబు, మధురాజు కొరముట్ల సుధాకర్, ఎల్లయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్దిదారులకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

రాయచోటి.డిసెంబర్ 27 ప్రభాతవార్త



సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్దిదారులకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ అన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంఫ్ కార్యాలయం నుంచి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు బైఅన్యువల్ ప్రోగ్రామ్‌లో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన రాష్ట్రంలోని 2,79,065 మంది లబ్దిదారుల కు 590.91 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతా లలోకి నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. అన్నమయ్య జిల్లా నుంచి 19582 మంది లబ్దిదారులకు 15.72 కోట్లు జమ చేశామన్నారు. నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల, బ్యాంక్ ఖాతాలు సరిగా లేకపోవడం వల్ల ఏ కారణాలు అయినా సరే అర్హులందరికి కూడా సంక్షేమ పథకాలు అందకపోతే అటువంటి వారికి అందరు కూడా మిస్‌కాకుడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది మీ గడప వద్దకే వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులైన వారం దరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఆర్థిక లబ్దిని నేరు గా తమ ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, వివిఎస్డ బ్ల్యుఎస్ఎవో మోహన్‌రాజు,డిఆర్‌డిఏ సత్యనారాయణ, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సాధికారిత అధికారి జాకీర్ హు స్సేన్, జిల్లా అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ**



కడప, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చే లక్ష్యంతో.. ప్రజల కు సంతృప్త స్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని.. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాల యం నుండి అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపో యిన వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. విసి ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జేసీ సి.ఎం.సాయికాంత్ వర్మ తోపాటు రాష్ట్ర పీఆర్ అండ్ ఆర్డీ కమీషన్ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సి.విజయ్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి. శివ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపోయిన వివిధ పథకాలకు చెందిన 11,675 మంది లబ్దిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన 17,58,47,450 లకు సంబందించిన మెగా చెక్కును.. జేసీ సాయికాంత్ వర్మ.. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధులతో కలిసి అందజేశారు. అనంతరం జేసీ సి.ఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు జిల్లాలో సంతృప్త స్థాయిలో అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా.. అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి "వైఎస్సార్ రైతు భరోసా", వైఎస్ఆర్ పంటల బీమా సాయం ద్వారా నష్టాల నుంచి బయటపడి లాభాలు పొందుతున్నాం. పెండింగ్ లో ఉన్న నష్టపరిహారం మొత్తం ఈ రోజు అందుకోవడం ఆనందంగా ఉంది. రాష్ట్ర రైతులు ఊహించనంతగా చెప్పిన దానికంటే అదనంగా.. సీఎం రైతులకు సాయం అందిస్తుండటం మా అదృష్టం. జగనన్న ప్రభుత్వం వచ్చాక రైతులు దళారీ వ్యవస్థ నుండి పూర్తిగా బయట పడగలిగారు.

# పిఎంఏవై గ్రామీణ రిజిస్ట్రేషన్స్ యుద్ధప్రాతికన పూర్తి చేయాలి

**జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో అలసత్యం వద్దు.. పురోగతి సాధించండి**

**జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ**

కడప, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



జగనన్న గృహ నిర్మాణ పథకం, ప్రాధాన్యత భవన నిర్మా ణ పనుల ప్రక్రియను వేగవంతంగా, యుద్ధప్రాతిపదికన చేసి లక్ష్యాన్ని అధిగమించాలని.. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఏం. సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగ ళవారం కలెక్టరేట్ సభాభవన్‌లో జరిగిన గృహనిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో జగనన్న కాలనీలు, ప్రయారిటీ బిల్డిం గుల నిర్మాణ పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు.. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి తదితర అంశాలు, ఎజెండాలపై.. మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఇంజినీర్ అధికా రులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ.. నేరుగా సమీక్షించారు.కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ తోపాటు...మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పిడి కృష్ణయ్యలు హాజ రయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ....పి.ఎం.ఏ.వై. గ్రామీణ రిజి స్ట్రేషన్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గృహ నిర్మాణాల లక్ష్య సాధన కోసం మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి.. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా.. ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా.. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. గ్రౌండింగ్, మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి నిర్మాణ పనులను లక్ష్యం మేరకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, అలసత్వం వహించే అధికారులపై.. చర్యలు తప్పవన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు సదుపాయాలను సమకూర్చాల న్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్దితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపిస్తూ.. ప్రతి అంశాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయాలన్నారు. ప్రయారిటీ బిల్డింగ్స్ కు సంబంధించి.. పురోగతిలో వెనకబాటులో ఉన్న, ఇప్పటికీ బేస్ మెంట్ కూడా జరగని గ్రామాల్లో.. పంచాయితీరాజ్ శాఖ డీఈలు, ఈఈ లు, ఏఈలు ఎం.ఎస్.ఓ.లు ఆయా గ్రామాల్లో జరుగుతున్న గృహనిర్మాణ పనులను అక్కడే బస చేసి నిర్మాణ దశలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప , జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేష్ లు, హౌసింగ్ పిడి కృష్ణయ్యతో పాటు.. అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మం డల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## లేఔట్లు ఏర్పాటుకు కన్వర్షన్ తప్పనిసరి : ఆర్‌డివో రంగస్వామి

గాలివీడు.డిసెంబర్ 27 ప్రభాతవార్త

భూ విక్రయాలలో లేఔట్ ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా కన్వర్షన్ చేసుకోవాలని ఆర్డీవో రంగస్వామి సూచించారు. మంగళవారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన తహశీల్దార్ దైవాదీనంతో కలిసి కరిమిరెడ్డిగారిపల్లి వద్ద ఉన్న లేఔట్‌లను పరిశీలించారు. అక్కడున్న లేఔట్లలో ఎవరెవరో కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేయాలంటే తప్పనిసరిగా వ్యవసాయేతర భూమిగా బదలాయింపు చేసుకోవాలన్నారు. నిబందనలకు విరుద్దంగా అక్రమ లేఔట్‌లు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు ఎగువగొట్టివీడులో జరిగిన శాశ్విత భూ హక్కు సర్వే కార్యక్రంలో పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:



జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె లో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెలో ప్రతి గడపకు వెళ్లి ఎమ్మెల్యే ప్రజల సమస్యలు ఆరా తీశారు. ప్ర భుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని ఎంత మేర లబ్ధి చేకూరు తోందనే విషయాలు వివరించారు. అర్హులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్లపై ఎటువంటి ఆందోళనలు వద్దని అర్హులకు ఎటువంటి అన్యాయం జరగదని తెలిపారు.

**కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య**

సీఎం జగన్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడు తూ విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు కార్పొరేట్ స్థాయికి మించి ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జగనన్న కానుకగా రూ.688 కోట్లు వెచ్చించి బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజజారెడ్డి, సంజీవరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, ఆదర్శం సిఎం సొంతం : ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం, ఆదర్శం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సొంతమని రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు మండలంలోని కృష్ణానగర్, న్యూకృష్ణానగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పథకాలను లబ్ది దారులతో ముచ్చటించారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల రథసారధి అన్నా రు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి చేతనైన సహా యంగా ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలను అందజే యడం ఆయన నిజాయితికి నిదర్శనమని, పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో జగన్‌మో హన్‌రెడ్డికే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే ఫలితాలను అందిస్తున్నారని, ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే అర్హతే లేదని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. చదువ ుకునే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశా రని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి పథకాలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వానికి తిరుగులేని విజ యబావుటా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్న మయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమా ర్‌రెడ్డి, మండల రథసారధి రామిరెడ్డి ధ్వజారెడ్డి, గ్రామ పం చాయతి సుపరిపాలికుడు తోట శివసాయి, సుధాకర్‌రాజు, దొంతిరెడ్డి రాజారెడ్డి, కొప్పల శంకరయ్య, అన్వర్‌బాషా, కరిముల్లాతో పాటు వైసిపికి చెందిన ప్రముఖ కార్యకర్తలు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో డ్రైనేజి సమస్యపరిష్కారం

**కలికిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



మండలంలోని మేడికుర్తిపంచాయితీ పడమట కురవపల్లెలో స్థానిక సర్పంచ్ నాగవేణి, కార్యదర్శి రమేష్‌బాబులు చొరవతో డ్రైనేజిసమస్య పరిష్కారం అయ్యింది. గ్రామంలో డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మాజీ ఎంపిటిసి జనార్ధన్‌గౌడు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంజరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్, కార్యదర్శిలు డ్రైనేజి కాలువలకు మరమ్మత్తులుచేసి సమస్యను తీర్చారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత బుడ్డాయపల్లె రాజీవ్ గృహ కల్ప నందు న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ అరెస్ట్, రిమాండ్ స్టేజ్ గురించి వివరించారు. పారిశ్రామిక కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయం గురించి తెలిపారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనల పేరిట పెన్షన్లకు కోతపెట్టడం తగదు

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు ఇచ్చే సామాజిక పెన్షన్ల లేనిపోని నిబంధనలతో సంవత్సరాల తరబడి వస్తున్న వాటిని నిబంధనల పేరిట కోత కోయడం తగదని వాటిని వెంటనే కొనసాగించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మగ్బుల్ బాషా పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. ఎన్నడూ లేని విధంగా ఒకుంటి సాకులు చెప్పి పెన్షన్లు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, లక్ష్మీదేవవి, ఖాసీం, సుబ్బరాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వే వైసీపీ భూకబ్జాదారులకు రాజమార్గం

### – మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

భూమి ఏది, ప్రైవేటు వ్యక్తుల భూములు ఏవో వారు ఉన్నారా లేదా తెలుసుకొని ఉన్నా కూడా దొంగ డాక్యుమెంట్లు సృష్టించుకొని రాజమార్గంలో కబ్జా చేస్తున్నారని డీసీసీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ అన్నారు. ఉదాహరణకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాయచోటిలో కేటాయించిన స్థలం పోగా 15 ఎకరాల ప్రభుత్వ భూమిని దొంగ డాక్యుమెంట్లు సృష్టించుకొని రిజిస్టర్ చేయించుకొని రాజమార్గంలో కబ్జా చేసిన వారిపై కేసులు నమోదయ్యాయి. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నదన్నారు.

## ప్రతి విద్యార్థి పాఠశాలకు రోజూ హాజరు కావాలి

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి ప్రభుత్వం సమకూర్చిన యూనిఫాంతో రోజూ పాఠశాలకు హాజరుకావాలని క్రమశిక్షణతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని కడప నగరం, కటికవీధిలోని నగరపాలక ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ దావూద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్ ఆదిమూలపు శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే ఇటు విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బేపారి ఫక్రుద్దీన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యారులు పాల్గొన్నారు.

## భవానీ మాలదారులకు జయరామ్‌నాయుడు బాసట

### సొంత నిధులతో యాత్రకు బస్సు ఏర్పాటు

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**



మదనపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామ్ నాయుడు భవానీ మాలదారులకు బాసటగా నిలిచారు. సొంత నిధులతో యాత్రకు బస్సును ఏర్పాటచేశారు. ఈ బస్సును అంకిశెట్టిపల్లె పంచాయితీ కొత్తపల్లె నుంచి మేల్‌మత్తూరుకి మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరామ్‌నాయుడు మాట్లాడుతూ భవానీ యాత్ర ఎంతో పవిత్రమైందన్నారు. మహిళలు, పురుషులు భవాని మాల దారణతో అమ్మవారిని దర్శించుకొని తమ భక్తిని చాటుకొంటున్నారన్నారు. తమిళనాడులోని మేల్ మత్తూరులో అమ్మవారు కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ది గాంచిందన్నారు. ప్రతి ఏడాది భక్తులు తమ కోర్కెలు తీర్చుకొని మొక్కులు తీర్చుకునేందుకు అక్కడికి వెలు తుంటారన్నారు. భవానీ మాలదారుల సౌకర్యార్థ ఈ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అన్ని రకాల యాత్రలకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీకలుబైలు సర్పంచ్ ఎం.ప్రభాకర్, టిడిపి రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో గోవింద భక్తులు భజన ప్రదర్శన


**పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః**



రాష్ట్ర సాంస్కతిక ప్రదర్శనలో భాగం గా మంగళవారం సమరసత సేవా ఫౌండే షన్ భజన బందం పీలేరు వారిచే స్థానిక తితిదే కళ్యాణమండపం నుంచి పురవీధులలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రద ర్శించారు. కార్య క్రమంలో జిల్లా మండల కన్వీనర్ లక్ష్మణరెడ్డి వారి బృందం స్థానిక విశ్రాంతి ఎంఈఓ శ్రీమతి రెడ్డెమ్మ, హెచ్ఎం రామమూర్తి, రమాదేవి, చెంగమ్మ, మునెమ్మ, గరగరాజు, శ్రీరాములు, జయచంద్ర, రామమూర్తి పాల్గొన్నారు.

## 305 నూతన పెన్షన్లు మంజూరు : ఎంపీడీఓ

**పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః**



వివిధ రకాల పెన్షన్ పథకాలకు 305 మందికి పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులకు జనవరి నుంచి పెన్షన్లు అంద జేయనున్నట్లు తెలిపారు. వివరాలు అగ్రహారం -19, బాలంవారిపల్లె-3, బండ్లవంక-30, బోడు మల్లువారి పల్లె -18, దొడ్డిపల్లె-12, గూడరేవుపల్లె -12 , కాకులారంపల్లె,-16 కావలి పల్లె- 18, ముడుపులవేముల -26, నాగిరెడ్డి కాలనీ-30, పీలేరు-27, రేగళ్లు-2, ఆర్టీసీ నల్లగుట్ట -35, తలపుల1- 18, తలపుల2- 17, వేపులబైలు-22 మొత్తం 305 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ స్థానిక విలేకరులకు తెలియ జేశారు.

## జగనన్న సేవలు మరువలేనివి

**ముద్దనూరు డిసెబబర్ 27, ప్రభాతవార్త**



విద్యార్థుల ఉన్నత చదువుల కోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసే సేవలు, ఎప్పటికిని మరువలేనివని,ముద్దనూరు మాజీ మండలాధ్యడు కె వి మునిరాజారెడ్డి పేర్కొన్నారు. ముద్దనూరు ఎంపిడిఓ వెంకట రమణారెడ్డి, ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదాకర్ ఆద్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు, ట్యాబ్‌ల పంపిణీ కార్యం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముద్దనూరు మాజీ మండలాధ్యక్షుడు కె వి మునిరాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం మాటున నిరుపేదలు ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కొక్క విద్యార్థికి ట్యాబ్ లను అందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి సేవలు చేశారన్నరు. ఉన్నతమైన చదువులను అందరికి అందుబాటులోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఉపా ద్యాయునీ, ఉపాద్యాయులు పద్మావతి, భాస్కర్, దయాకర్, మాదవరెడ్డి, తిరు పతయ్య, పలువురు ప్రముఖులు రమేష్ పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు.. మట్టి తీయడం మరిచారు..

**కడప వైద్యవిభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



కడప చిన్నచౌకు మానసా కల్యాణ మండపం ఎదురు సందులో సిమెంటు రోడ్డు వేయడం జరిగింది. ఈ రోడ్డు వేసే క్రమంలో సైడ్ ఉన్న రోడ్డుకు మెయిన్ రోడ్డులో మట్టి తీసి రోడ్డుకు అడ్డం వేశారు. ఈ మట్టిని రోడ్డుకు అడ్డం ఉంచారు. చాలా వరకు కాంట్రాక్టర్‌కు, కాలనీ వాసులు ఫోన్ చేసి చెప్పినా పట్టించుకోవడం లేదు. దయ చేసి ఈ రోడ్డును శుభ్రం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. వాహనదారులు, పాదాచారులు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**దువ్వూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మనే రాంపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి వచ్చిన లబ్ధిని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని సంక్షేమ పథకాల్లో కోతల్లేవన్నారు. జనవరి 1 నుంచి రూ.2500 ఇచ్చే పింఛను రూ.2750 పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది వరి ధాన్యానికి గిట్టుబాటు ధర ఉందని కేసీ కాలువ కింద వరి నూర్పిడి జరుగుతోందని వ్యాపారులు రైతుల వద్దకే వెళ్లి ఎక్కువ దరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య

**దువ్వూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూళ్లలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల వల్ల నాణ్యమైన విద్య సమకూరుతుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూళ్లలో బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ముందు చూపుతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఉపయోగ కరంగా ఉంటుందని ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట ఒక రోజులో ఉన్నా 24 గంట ల పాటు విద్యార్థులు సబ్జెక్టులు నేర్చుకోవడానికి వీలుందన్నారు. కార్యక్రమంలో పుల్లారెడ్డిపేట సర్పంచ్ ఇరగంగిరెడ్డి వీరమ్మ, ఎంపీటీసీ చెన్న ఓబులమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, ఎంఈవో శివజ్యోతి పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనతోనే నిరుపేదల అభివృద్ధి

**వాల్మీకిపురం, డిసెంబరు 27 ప్రభాతవార్తః**



రాష్ట్రంలో సంక్షేమ పాలనతోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం గడప గడపకు మన ఎమ్మెల్యే కార్య క్రమంలో భాగంగా పట్టణం లోని బజారువీధి, తిరుపతిరోడ్డు తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రతి గడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వినతులను తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు మంజూరుపై విన తులు ఎక్కువగా వస్తున్నాయని త్వరలోనే అర్హులైన పేదలందరికి ఇంటి పట్టాలు పంపిణీతో పాటు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈప్రాంతాల్లో మౌళిక వసతు లపై దృష్టి సారిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో సర్పంచి గంగులమ్మ, ఉపసర్పంచి కేశవరెడ్డి, వైకాపా మండల అద్యక్షులు భాస్కర్, మైనారిటీ నాయకులు కలీం, అశోక్ కుమార్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## కోవిడ్ వైరస్‌ను ఎదుర్కోవడమే లక్ష్యం

**వాల్మీకిపురం, డిసెంబరు 27 ప్రభాతవార్తః**



చైనా, బ్రెజిల్ దేశాల్లో కోరలు చాచుతున్న కోవిడ్ వైరస్ దష్ట్యా మనమందరం ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు కోవిడ్ వైరస్‌ను సమర్థ వంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు వెలుతున్నామని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజాబేగం అన్నారు. మంగళ వారం స్థాఇక ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ రోగుల కోసం ప్రత్యేకంగా ఆక్సిజన్‌తో ఏర్పాటుచేసిన పడక గదులను వైద్యులు పరిశీలించి , మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ముందస్తు చర్యలలో భాగంగా జనరల్ వార్డులకు సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఆక్సిజన్, పడకల వార్డుతో పాటు ల్యాబ్, రాపిడ్ కిడ్స్‌తో వైద్య సిబ్బంది సర్వంసిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్యామ్, శ్రీలక్ష్మీ, గురుస్వామి, సంధ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారను.

## అరటి సాగు తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి : ఏవో

**ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో సాగు చేస్తున్న అరటి రైతులు వర్షాకాలం సీజనల్ తెగుళ్ల సోకే ప్రమాదం ఉందని అందువల్ల అరటి సాగు చేసే రైతులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎప్పటికప్పుడు మొక్కల ఎదుగుదలను బట్టి వాటి వివరాలు ఫొటోల ద్వారా వ్యవ సాయాధికారులకు తెలిపితే తెగుళ్ల నివారణకు తగిన మందులను మోతాదులో వాడాలని పలు సూచనలు, సలహాలు ఇస్తామని ఏవో శ్రీరాములు తెలిపారు. అన్ని విధాలా రైతులు పంటల సాగుపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ ఏవో మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## 29న పద్యపఠన పోటీలు

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 27, ప్రభాతవార్త**

వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేది ఉదయం 9గంటలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని జిల్లా గ్రంథాలయంలో వేమన పద్య, చిత్ర లేఖన పోటీలను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు మురి కూటి సూర్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు మూడు విభాగాల్లో (సబ్ జూనియర్, జూనియర్, సీనియర్) విడివిడిగా ప్రథమ బహుమతి రూ.1000, ద్వితీయ బహుమతి రూ. 600, తృతీయ బహుమతి రూ.400 అందజేస్తామని, పట్టణంలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. వివరాలకు 9849354729, 9490452744 నెంబర్లను సంప్రదించాల్సినదిగా కోరారు.

## స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**నందలూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ విక్టరి స్కాట్ గ్రూపు 24వ వార్షికోత్సవం, సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాజంపేట పార్ల మెంటరి స్థాయి విద్యార్థులకు క్రీడలు, విద్య, వైజ్ఞా నిక, సాంస్కృతిక పోటీలను ఈనెల 28 నుండి జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు వేపగుంట సామ్రాజ్ తెలిపారు.

## మదనపల్లెలో యువకుడు దారుణహత్య

(మొదటి పేజీ తరువాయి)



సంఘటనా స్థలంలో పోలీసులు, హతుని పాతచిత్రం

కుటుంబసభ్యులే ఈ హత్య చేశారంటూ వారు ఆరో పించారు. అయితే సంఘటనా స్థలంలో మద్యం బాటిళ్ళు, వాటర్ ప్యాకెట్లు,పేపర్‌ప్లేట్లు పడి ఉన్నాయి. అలాగే వాహ నంపై కారంపొడి పడి ఉంది. ప్రత్యర్థులు అతిగా మద్యం తాపించి వాహనమెక్కి బయలుదేరే ముందు కళ్ళల్లోకారం పొడి చల్లి హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పైగా ఎడమచేతి మణికట్టు తెగిపోయి ఉండడంతో కొడవలికి చెయ్యి అడ్డు పెట్టడంతో మణికట్టు తెగి కిందపడి పోయాడని, అనంతరం భుజం, తల నరికినట్లు తెలుస్తోందని చెబుతున్నారు. వాహనం మృతదేహాన్ని అక్కడే విడిచిపెట్టి తల తీసుకుని పారిపోయినట్లు తెలుస్తోందన్నారు. వెలుతూ ఖాళీ బీరుబాటిళ్ళు, కుడిచేతి వేలికి తగిలించి వెళ్లడంతో అనుమానం మరింత బలమైంది. కాగా ప్రత్యుర్థులే ఈహత్య చేశారంటూ రమేష్ తండ్రి వెంకటరమణ ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే రమేష్ శరీరంపై డ్రాయర్ తప్పా ఇతర దుస్తులు లేవు. పథకంలో భాగంగా ప్రత్యర్థులు మహిళను ఎరవేసి నమ్మించి మామాడితోపులోకి తీసుకువచ్చారని ఈ మేరకు హత్య చేసి మహిళను తీసుకుని పరారయ్యారంటూ సంఘటనా స్థలం వద్ద స్థానికులు చర్చించుకొంటుండం గమనార్హం. అదే విధంగా అందరూ కలిసి పూటుగా మద్యం సేవించారని, మందు ఎక్కువై రమేష్ తూలడంతో ప్రత్యర్థులు ఇదే అదునుగా భావించి హత్య చేశారంటూ మరి కొందరు చర్చించుకొంటున్నారు. అయితే తల కనబడకపోవడంతో హత్య ఎలా జరిగిందనేది ఎవరూ గుర్తించలేక పోతున్నారు.అటు పోలీసులు, ఇటు స్థానికులు ఆయా కోణాల్లో ఆలోచిస్తూ ఇలా జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఘటనపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదని పోలీసులు చెబుతున్నారు. కానీ రమేష్ కుటుంబీకులు మాత్రం ప్రత్యర్థులైన వెంకటరమణ కుటుంబసభ్యులపై అనుమానం వ్యక్తం చేశారు. వారుతప్పా వేరేవాళ్ళు ఇలా చేయడానికి ఆస్కారం లేదని, ముమ్మాటికి ప్రత్యర్థుల పనేనంటూ బాధితులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పోలీసులుచిత్తూరు నుంచి క్లూస్ టీం, డాగ్స్క్ మృతుని స్థలం నుంచి వేగంగా అరకిలోమీటర్ వరకు పరిగెత్తి ఆగిపోయింది. మే 31న వెంకటరమణ హత్య, తాజాగా ప్రత్యర్థి రమేష్ హత్యకు గురికావడంతోగుండ్లబురుజు గొల్లపల్లెలో భయాందోళన నెలకొంది. ఏ క్షణం ఏఘటన జరుగుతుందోనని గ్రామ ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా హత్య ప్రతీకారా హత్యలతో హడలిపోతున్నారు. ఫ్యాక్షన్ తరహాల్లో హత్యలు జరుగుతుండడంతో స్థానికులు ఆందోళనచెందుతున్నారు. అయితే అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ చెప్పారు. ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు హత్య కేసు చేదనకు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఇందులో భాగంగా సమాచారం అందిన వెంటనే ఎస్పి, ఏఎస్పి రాజమల్లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసు చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేవామన్నారు. ఘటనకు సంబంధించి క్లూ దొరికిందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నేరస్తులను అరెస్టు చేస్తామన్నారు. ముఖ్యంగా కేసు దర్యాప్తు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో సిఐలు మురళీక్రిష్ణ, శివాంజనేయులు, సాదిక్‌అలీ, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానం

**రామాపురం.డిసెంబర్ 27 ప్రభాతవార్త**



అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవాలయం జనవరి రెండవ తేదీన వైకుంఠ ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనం ద్వారా మహావిష్ణువుని దర్శించుకునేందుకు ఏరా ్వట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు ఆలయ కమిటి సభ్యుడు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి తెలిపారు. జిల్లాలోని పేరు మోసిన మహావిష్ణువు దేవస్థానం మండలంలోని బండపల్లి టోల్ ప్లాజాకు కూతవేటు దూరంలో కంబారాయుని కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానం వైకుంఠ ఏకాదశికి పలు జిల్లాల నుంచి స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండోలుగా ఇక్కడికి చేరకుంటారని వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు బసిరెడ్డి తెలిపారు. ప్రజలకు కావలసిన వసతి సౌకర్యాలు అన్నదాన కార్యక్రమాలు వేద పండితులు నడుమ స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు స్వామిని దర్శించుకునే విధంగా స్వామి కళ్యాణోత్సవానికి కావలసిన ఏర్పాటును ఆలయ కమిటి చైర్మన్ సతీమణి కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ ముక్కోటి భారతి స్వామి సన్నిదిలో రాత్రి పగళ్లు కష్టపడి ప్రజాసేవకే అంకితమయ్యారు.

## ప్రతి ఒక్కరిలో నైతిక విలువలపై అవగాహన కలిగిఉండాలి

### -మండల విద్యాశాఖాధికారి సి.రామక్రిష్ణుడు

**రామాపురం.డిసెంబర్ 27 ప్రభాతవార్త**



సమాజంలో నైతిక విలువలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, విద్యార్థులకు వాటిపై పూర్తి స్తాయిలో అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖాధికారి రామక్రిష్ణుడు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కనపర్తి శివశంకర్‌రెడ్డి, చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో ఏపి మోడల్ స్కూల్ నందు ఏర్పాలు చేసినటువంటి విద్యార్థులు నైతిక విలువలు అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని మరియు లక్ష్య సాధనకై శ్రమించి విజయాలను నమోదు చేసి ఖ్యాతి ఘడించాలని చెప్పారు. నైతిక విలువలతో కార్యకలాపాలు చేపట్టిన వారికి విజయాలు వెంబడిస్తాయని మరియు ఉత్తమ స్తానాలకు చేకూర్చుతుందని అభిప్రాయపడుతూ పురాతన కాలంలో నైతిక విలువలకు ప్రత్యేక చోటు ఉన్నదని తెలిపారు. సమాజంలో చోటు చేసుకునేటువంటి అసాంఘిక కార్యక్రమాలకు మరియు మోసపూరిత సంఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చనని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కావద్దని మరియు మొబైల్ ఫోన్ల వాడకాన్ని తక్కువ చేసుకుని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యాన్‌శ్యామలాదేవి, మానవతా గౌరవసలహాదారుడు వెంకరమణ, జిల్లా కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, కమిటి సభ్యులు రామచంద్రారెడ్డి, మాజీ అద్యక్షులు బివి రమణ, మాజీ సెక్రటరీ జి.సుదర్శన్‌రెడ్డి, విద్యార్థినిలు, ఉపాద్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్, వైద్య సామాగ్రి అందజేత

**రామాపురం.డిసెంబర్ 27 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆద్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు షేక్ బీబీజాన్ జ్ఞాపకార్దంగా వాళ్ల కుమారులు ఎన్ఆర్ఐ షేక్ తాజ్ మరియు బ్రదర్స్ ఆర్థిక సౌజన్యంతో రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్ వైద్య సామాగ్రి అందజేయడం జరిగిందని అద్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఐ షేక్ తాజ్ మరియు బ్రదర్స్‌వారి తల్లి జ్ఞాపకార్దంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేయాలనే సంకల్పంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్, వైద్య సామాగ్రి అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాత ఎన్ఆర్ఐ షేక్ తాజ్ మరియు బ్రదర్స్ మాట్లాడుతూ మా తల్లి షేక్‌బీబి జాన్ జ్ఞాపకార్దంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్, వైద్య సామాగ్రి అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి కొరతను గుర్తించి వీల్ చైర్, వైద్య సామాగ్రి అందజేసినందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారికి, ఎన్ఆర్ఐ షేక్ తాజ్ మరియు బ్రదర్స్‌లకు ఆసుపత్రి సిబ్బంది తరపున దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఉపాద్యక్షులు వి.హరీస్‌చంద్ర, రియాజ్, నాగేశ్వర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమితో వైకాపా పతనం ఖాయం

**వేంపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త :**



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓటమి ఖాయమని, దీంతో వైకాపా పతనం కాక తప్పదని పులివెందుల తెదేపా ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లె మండలం నందిపల్లె గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అవినీతి, కరెంటు ఛార్జిల పెంపు, పింఛన్ల తొలగింపు, తదితర ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, నాయకులు ఆర్వి రమేష్, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లికార్జున, మహమ్మద్, డక్కా రమేష్, యాసిన్, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**రాయచోటి.డిసెంబర్ 27 ప్రభాతవార్త**



రాయచోటి నియోజకవర్గం పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు హెల్పర్‌ల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటియుసి అనుబంధ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కార్యకర్తలు సునిత, రామతులసి, సావిత్ర, విజయకుమారి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాట్యగంధర్వ బహుమతులు

**రాయచోటి టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం స్థానిక శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో 6, 7 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గరికపాటి హిమచరణ్, కులంపల్లి భానుప్రకాష్‌లు నాట్యగంధర్వ అవార్డులు సాధించి తెలుగుబుక్‌ఆఫ్‌రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నారు. శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం ఏజిఎం రమణ, ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్‌బాష విద్యార్థులను అభినందించారు. అభినయ నృత్యాలయ వారు హిందూపురంలో నిర్వహించిన నృత్యనీరాజనం లో పాల్గొన్న విద్యార్తులు 9 గంటల పాటు నిర్విరామంగా కూచిపూడి భరతనాట్యం విభాగాల్లో నృత్యం చేసి బహుమతి సాధించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మహబూబ్‌బాష మాట్లాడుతూ శ్రీచైతన్య యాజమాన్యం పిల్లల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముందుచూపుతో రూపొందించిన విద్యా ప్రణాళికలు పిల్లల చదువుతో పాటు నృత్యం, సంగీతం, చిత్రకళలు, వక్తృత్వం లాంటి విభాగాలోల బహుముఖ ప్రజ్ఞావంతులుగా రాణించి మొదటివరుసలో నిలిచి మెరుగైన విజయాలు సాధించడానికి దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.సుబ్బోజి, వి.శివార్జున్‌రెడ్డి, బి.వి.ప్రసన్నకుమారి, కె.రాధిక, వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం, పి.ప్రతాప్, నరేంద్ర, అల్లాబకష్, నాగార్జున, సురేస్, ఇంచార్జిలు వరప్రసాద్, నస్రిన్, నాగరాణి, హేమలత, శశికళ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ళలో గడప గడప కార్యక్రమం

**పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 27ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాయలం-4లో మంగళవారం గడప గడప కార్యక్రమంలో భాగంగా నవరత్నాలులోని సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ఐ సింధుజ, ఎంపిటిసి గురప్ప, కార్యకర్తలు, మండల స్థా అధికారులు, ఎంపిటిసిలు, మాజీ వార్డు నెంబర్ బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి- ఎమ్మెల్యే

**అట్లూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే డా॥ సుధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కస్తూర్బా గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట్యాబ్‌లను 40 మందికి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి మండలంతో పాటు తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**



అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. పట్టణం లోని 25వ వార్డు నక్కలదిన్నెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరు పేదలుగా ఉండి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల తొలగింపు వస్తున్న అపోహలు మానుకోవాలన్నారు. అర్హులుగా ఉన్న వారికి తొలగించినా మళ్ళీ పెన్షన్ల జాబితాల్లో చేర్చడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకా లను ప్రవేశపెట్టారన్నారు. కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేకు వార్డులో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, రేణుక, శారదారెడ్డి, నాయకులు ఇర్ఫాన్, లారా, దండు కరుణాకర్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

## సెక్రటరీలు విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలి

### జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయితీ, సచివాలయ సెక్రటరీలు విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలని జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాలులో నియోజకవర్గ గ్రామ పంచాయితీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతిసెక్రటరీ బయోమెట్రిక్ విధానాన్ని అవలంభించాలన్నారు. కార్యదర్శులు అనవసరంగా సెలవు పెట్టకుండా విధి నిర్వహణలో బేష్‌రత్తుగా ఉండాలన్నారు. సచివాలయాల్లో రోజుకొక ఉద్యోగి సెలువులో ఉండాలన్నారు. హాజరు పట్టికను సక్రమంగా నిర్వహించాలన్నారు. వేల్ఫేర్ సెక్రటరీలు ప్రభుత్వ పథకాల వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 26నుంచి జనవరి 14వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రత్యేక డ్రైవ్‌గా నిర్వహించాలన్నారు. ట్యాంకులు శుభ్రం చేయుట, సున్నం, బ్లీచింగ్ పౌడర్ మిశ్రమాన్ని అపరిశుభ్రమైన చోట చల్లించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వారంలో ఒక్కరోజు డ్రైడే, కరోనా నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓలు లీలామాధవి, చలపతి, ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య, సెక్రటరీలు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగులపై ఆర్.క్రిష్ణయ్యకు వినతి

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**



బిసి ఉద్యోగుల సమస్యలపై రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసి సంక్షేమ సంఘం సభ్యులు ఆర్.క్రిష్ణయ్యకు రాష్ట్ర బిసి ఉద్యోగుల సంఘ కన్వీనర్ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమో షన్లలో రిజర్వేషన్ కల్పించాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బిసి లైజెన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మండల కమీషన్, మురళీధర్‌రావు కమిషన్‌లోని సిఫారసులను వెంటనే అమలు చేయాలన్నారు. దేశంలో బిసిలకు ప్రత్యేకంగా ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్టంలో తొలగించిన 26బిసి కులాలను తిరిగి బిసి జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యారంగంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలు : ఎంపిపి

**కురబలకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



విద్యారంగంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారని కురబలకోట ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతిలు అన్నారు. మంగళవారం ముదివేడు హైస్కూల్లో ఏపి మోడల్‌స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం విద్యావిదానంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. బైజూస్ ఫీలోడెడ్ ట్యాబులను ఈసందర్భంగా విద్యార్థులకు అందజేశారు. మండలంలోని 8వ తరగతి విద్యార్థులకు 526మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వా నితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, ముదివేడు రాయల్‌బ్రదర్స్ అంజాద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, ఎంపిడిఓ దీలీఫ్‌కుమార్, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ యోజనాగాంధీ, స్కూల్‌కమిటీ ఛైర్మెన్ పద్మ నాభరెడ్డి, ఎంపిటిసి నిర్మల, విశ్వేశరెడ్డి, రజని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులను చైతన్య పరిచేందుకే శిక్షణా కార్యక్రమాలు : ఏడిఏ

**కలికిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి అధిక దిగుబడులు సాధించేందుకే ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా వనరులకేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మేడికుర్తి రైతుభరోసాకేంద్రంలో రైతులకు నానోయూరియా వాడడం వల్ల కలిగే లాభాలపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏడిఏ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ నానో యూరియా వాడటం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునని పేర్కొన్నారు. ఎకరాకు 500మిల్లిల నానో యూరియాను వాడవచ్చునని పేర్కొన్నారు. అదే విధంగా మామిడి, వేరుశెనగ, టమోటాలలో ఆశించే చీడపీడపురుగులవల్ల నివారించే మార్గాలపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారిణి జిఆర్.మమతారెడ్డి మాట్లాడుతూ రబీసాగులో సాగు చేసిన ప్రతి పంటను రైతులు పంటనమోదుచేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వ్యవసాయ సిబ్బంది ఇంద్రజ రైతులుపాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలు, ఉపాధ్యాయుల పోస్టులను కాపాడండి

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయంలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్‌ను రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాం బాషా, అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ ముస్తాక్ హుసేన్‌లు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రూట రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాం బాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉర్దూ పెన్షన్ పాఠశాలలను, అందులో విధులు నిర్వర్తించే ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను క్రమబద్ధీకరణ నుంచి మినహాయింపు ఇస్తూ యథావిధిగా కొనసాగించాలని, కొన్ని జిల్లాల్లో ఉన్నత అధికారుల ఆదేశాలకు విరుద్ధంగా ఉర్దూ మీడియం 3, 4, 5 తరగతులకు ఇతర మీడియం ఉన్నత పాఠశాలలో విలీనం చేశారని వివరించారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్య క్రమంలో రూట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్, రాష్ట్ర సహాయ ఆర్థిక కార్యదర్శి మహ్మద్ రఫీ, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సమీవుల్లా, ఏలూరు జిల్లా నాయకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## అవగాహనతో కూడిన విద్యే లక్ష్యం : ఎంపిపి

**పెద్దమండ్యం డిసెంబర్ 27 ప్రభాతవార్త**



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అర్థంతో పాటి అవగాహన సులభతరం అయ్యేవిద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్ అన్నారు. మంగళవారం వెలిగల్లు పెద్దమండ్యం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 8వతరగతి విద్యార్థులకు బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎంపిడివో పీరమ్మా దొరస్వామి, ఎంఈవో మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉజ్వల భవిషత్తును అందించి సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే లక్ష్యంగా పని చేస్తుందని విద్యార్థులు సక్రమంగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులుకు మంచి పేరు, గౌరవం తీసుకురావాలని కోరారు. శ్రద్ధగా చదువులో రాణించి ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం రామక్రిష్ణా, కమిటీ ఛేర్మెన్‌లు విద్యార్థుల తల్దింద్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో రైతులకు మహర్దశ : ఎంపిడిఒ

**తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టులోని కాలువల మరమ్మతులకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఏపీవో మాధవి ఉపాధి హామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రాజెక్టు ఆయకట్టు కాలువలను పరిశీలించారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల్లో పూడిన మట్టిని వెలికితీత, పిల్ల కాలువలు మరమ్మతులు చేపడితే రైతులకు సాగుకు అనుకూలంగా ఉంటుందని అధికారులు గుర్తించి వెంటనే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రాజెక్టు ఆయకట్టులోని సుమారు 5వేల ఎకరాల రబీ సాగుతో వేలాది మంది బడుగు బలహీన వర్గాల రైతులు లబ్ధి చెందడం ఖాయం. ప్రాజెక్టు కాలువల మరమ్మతుల పరిశీలనకు వచ్చిన అధికారులకు స్థానిక సర్పంచులు చెన్నరాయుడు, చిట్టిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీలు రెడ్డప్ప, రామకృష్ణతో పాటు రైతులు ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే కృషిని కొనియాడారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ శేఖరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు నరసింహులు, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## కోవిడ్ పరీక్షలు తప్పనిసరి

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్థానిక ఆసుపత్రిలో కరోనా పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం పేర్కొన్నారు. మంగళవారం కరోనా కోవిడ్ పరీక్షల కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక దూరం, మాస్కులు తప్పనిసరిగా దరించా న్నారు. కోవిడ్ రోజు రోజుకు ఇతర దేశాలలో విజ్రుంభిస్తోందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీల్ చైర్లు పంపిణీ

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ఏఎస్‌ఏ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు 10 వీల్ చైర్లు, 1 హియరింగ్ కిట్స్‌ను మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విభిన్న ప్రతిభా వంతులకు ప్రభుత్వం తోడుగా ఉందని ఆయన తెలిఎపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కుమారస్వామి, చంద్రకళ దాతల సహకారంతో ప్రొద్దుటూరు లోని దివ్యాంగులకు, వృద్ధులకు, అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సంఘం నేత రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్, చలపతిరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో చలి తీవ్రంగా పెరిగిందని దోమలు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. దివ్యాంగులకు, నిరుపేదలకు కప్పుకోవడానికి దుప్పట్లు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న కృతజ్ఞతలు తెలిపారు.

## ఘర్షణలో కేసులో నలుగురు అరెస్ట్

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీరాములు వీధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో నలుగురి నిందితులను అరెస్టు చేసినట్లు ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. వడ్ల పవన్‌తో బైకు తగిలిన విషయంలో సలావుద్దీన్, మహ్మద్ అస్లాం, షేక్ ఇసాక్, షేక్ మహ్మద్ హుసేన్‌లు ఘర్షణ పడడంతో పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరు నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలసిన బావాజి

**కలికిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం మండల ఎంపిపి వేంపల్లి నూర్జాహాన్ తనయుడు మండల వైసిపి యువనాయకులు వేంపల్లి బావాజి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించలని మంత్రికి విన్నవించారు. మండలంలో పలు అభివృద్ధిపనులకు నిధులు మంజూరు చేయాలని యువనాయకుడు బావాజి మంత్రిని కోరడం జరిగింది.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**మదనపల్లెక్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**



విద్యుదాఘాతంలో ఓ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం తంబళ్ళపల్లె మండలంలో చోటు చేసుకొంది. మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ తరుగువారిపల్లెకు చెందిన హరినాథ్‌రెడ్డి (50) రైతు ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి పొలానికి నీరు పెట్టుందుకు బోరువద్దకు వెళ్ళాడు. స్టార్టర్ పెట్టువద్ద మోటార్‌ను ఆన్‌చేస్తూ ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మంగళవారం స్థానిక రైతులు గుర్తించి కుటుంబసభ్యులకు, స్తానిక పోలీసులకు సమాచారం అందించారు. అయితే బోరు స్టార్టర్ పెట్టె అనుకొని మృతదేహం పడిఉంది. బోరు మోటార్ ఆన్‌చేస్తూ షాక్‌కు గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ సంఘటనతో తరుగువారిపల్లెలో విషాధాచాయలు అలుము కొన్నాయి. ఈ నేపధ్యంలో రైతు మృతితో అతని భార్య పిల్లలు అనాధలయ్యారు. అనంతరం మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

## పింఛన్ తొలగించే చర్యలు మానుకో జగన్‌రెడ్డి : టిడిపి

**కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



కమలాపురం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల కన్వీనర్ రాఘవరెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, హాస్పిటల్ మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు రూ.200 ఉన్న పింఛను రూ.2 వేలు చేసి ఐదు రెంట్లు పెంచిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 180 మంది పేదల పింఛన్ తొలగిస్తున్నామంటూ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. 300 యూనిట్లు ఎక్కువ బిల్లు వాడారని, నాలుగు చక్రాల వాహనం ఉందని, పొలం ఎక్కువ ఉందని, ఇంటి స్థలం ఉందని ఎలా రకరకాల సాకులు చూపి ఎలా తొలగిస్తారన్నారు. పింఛను మీద ఆధారపడి జీవించే పండుటాకులను ఇబ్బందులకు గురి చేయడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందని ఇప్పటికైనా తొలగించిన పింఛన్లు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఐటీడీపీ నరసింహా, అబ్దుల్ నబీ, మైనార్టీ నాయకులు హైదర్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డిజిటల్ విద్య : ఎమ్మెల్యే

**కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్‌లను అందించడం జరుగుతోందని విద్యార్థినీ విద్యార్థులు ప్రయోజనం పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, పార్టీల కతీతంగా ప్రభుత్వ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని సిఎం మదిలో కలిగిన ఆలోచనకు రూపమే ట్యాబ్‌లు పంపిణీ అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో జాఫర్ సాదిక్, వైస్ ఛైర్మన్లు ఎం.శ్రీనివాసులురెడ్డి, హార్టికల్చర్ సలహాదారు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి, ట్రైనీ కలెక్టర్ రాహుల్, మీనా, ఏపీసీ ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం సిబ్బంది, పలు స్కూళ్లకు 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ

**కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణంలో మంగళవారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎం.ఎన్.రాణి తహసీల్దార్ అమరేశ్వరితో కలిసి రేషన్ షాపులు 06, 09లను ఆకస్మిక తనిఖీ చేశారు. కార్డుదారులకు నిత్యావసర సరుకులు అన్ని సక్రమంగా అందుతున్నాయా లేదా అని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌షాపు డీలర్లు నిబంధనల మేరకు షాపు నిర్వహిస్తున్నారా లేదా అని విచారించారు.

## గ్రామ వార్డు వాలంటీరు పోస్టులకు నోటిఫికేషన్

**కమలాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

కమలాపురం మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపురం సచివాలయం-1లో బీసీ జనరల్ రిజర్వేషన్, కమలాపురం సచివాలయం64లో ఓసీ మహిళ, సంబటూరు సచివాలయం సీగోపలాపురం పంచాయతీలో ఓసీ జనరల్ రిజర్వేషన్, ఎర్రగుడి పాడు సచివాలయం పందిళ్లపల్లె పంచాయతీలో ఓసీ జనరల్‌కు ఉన్న 4 గ్రామ వార్డు వాలంటీరు పోస్టులకు ఆగ్రామ పంచాయతీ పరిధిలోని అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్తులు ఏపీవాలంటీర్ వెబ్‌సైట్ నందు వివరాలు డిసెంబరు 27, 28 తేదీల్లో నమోదు చేసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న అభ్యర్థులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నకలు పత్రాలు ఇవ్వాలని ఎంపీడీవో శేషాచలపతి తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపాలి

**జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దస్తగిరి దేవదానం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మీరు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఏటీఓ సతీష్ పెన్షనర్లకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధ్యక్షులు దేవదానం మాట్లాడుతూ పెన్షన్లకు ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని బకాయిలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్రారెడ్డి, గంగన్న, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామయ్య, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యారంగంలో డిజిటల్ విప్లవం : ఎమ్మెల్యే

**జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త: విద్యా రంగంలో భవిష్యత్తు అవసరాలను ముందే గుర్తించి డిజిటల్ విప్లవం తెచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. జమ్మలమడుగు టౌన్ స్థానిక బాలికల హైస్కూల్ నందు 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి రూ.32వేలు ఖర్చు చేసి బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అందించడం సంతోషకరమన్నారు. నగరాల్లో ఉన్న విద్యార్థులతో సమానంగా పోటీ పడొచ్చన్నారు.గతంలో పాఠశాలలో ఒక్క గది కట్టాలంటే నాయకుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ సీఎం జగన్ ప్రతి స్కూలుకు సమూలంగా మార్పులు తెచ్చారన్నారు. జగన్ అందిస్తున్న సౌక ర్యాలు, పథకాలు, అవకాశాలు అందిపుచ్చుకొని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరా లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శివమ్మ, హెడ్మాస్టర్ శోభారాణి, మార్బుల్ శీను, కొండారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారులకు రూ.50వేలు ఆర్థిక సాయం

**జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



మైలవరం జలాశయంలో ఆత్మ హత్య చేసుకొని మృతి చెందిన పల్లా గోవర్ధన్, వరలక్ష్మి దంపతుల ఇద్దరు పిల్లలకు మంగళవారం దేవగుడి నారాయణరెడ్డి సోదరుడు చదిపిరాళ్ల రామాంజులరెడ్డి, గోన పురుషోత్తంరెడ్డి భవిష్యత్తు దృష్ట్యా రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## ఆటో బహిరంగ వేలం

**కడప క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప రూరల్ సీఐ అశోక్ రెడ్డి పర్యవేక్షణలో పెండ్లిమర్రి పోలీసుల సమక్షంలో అక్రమ మద్యం రవాణా కేసులో మద్యం బాటిళ్లతో పాటు స్వాధీనపరచుకొన్న ఒక బజాజ్ ఆటోను బుధవారం ఉదయం 11 గంటలకు పెండ్లిమర్రి పోలీసుస్టేషన్‌లో వేలం పాట నిర్వహించడం జరుగుతుందని పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలని వినతి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొంత మంది వికలాంగుల పింఛన్లు తొలగించేందుకు విచారణ చేయాలని అధికారులను ఆదేశించిన నేపథ్యంలో కొంతమంది వికలాంగుల పింఛన్లు తొలగించబడ్డాయని వెంటనే ప్రభుత్వం పునరుద్దరించాలని ఆంధ్రప్రదేశ్ మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి మున్సిపల్ కమిషనర్ పీపీ రమణయ్యకు విజ్ఞప్తి చేసింది ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు ఎందుకంటే విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి పనులు చేసుకోలేరు కాబట్టి ప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్ల మీద జీవితం ఆధార పడి ఉంటుందన్నారు అటువంటి వారికి భరోసా కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని తక్షణమే పింఛన్లను కొనసా గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ కిషోర్ ఉపా ధ్యక్షులు మహమ్మద్ భాష వెంకటసుబ్బయ్య అల్తాఫ్ అస్లాం హనుమంతు ఖాజా హుస్సేన్ సాబ్ బాధితులు పాల్గొన్నారు.

## విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త**



రాష్ట్ర చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు చేపట్టారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు మై జ్యాస్ టాబులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆస్తుల కన్నా చదివే మిన్న అని నమ్మిన ముఖ్యమంత్రి ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించక విద్యకు పెద్దపీటవేశారన్నారు. ప్రతి విద్యార్థికి సాంకేతిక విద్య అందించే దిశగా మై జ్యాస్ సంస్థతో ఒప్పందం చేసుకొని ట్యాబు లను అందజేస్తుందన్నారు. డీఈవో దేవరాజు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున విద్యాశాఖకు ఏ రాష్ట్ర ప్రభుత్వము నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. ఈ మూడు సంవత్సరముల జగన్ ప్రభుత్వ పాలనలో సుమారు 55 వేల కోట్లు విద్యకు ఖర్చు పెట్టారంటే ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మండల అధ్యక్షులు సానబోయిన శేకర్ యాదవ్ నాలుగవ వార్డు కౌన్సిలర్ వరుకూటి ఓబులరెడ్డి ప్రొద్దుటూరు రాజుపాలెం మండల విద్యాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఇర్ఫాన్ భాష కమల్ భాష వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు పొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే

**చాపాడు డిసెంబర్ 27, ప్రభాతవార్త**



ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో దిన దిన అభివృద్ధి చెందుతున్నాయని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ .రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారము చాపాడు మండలం కేంద్రంలోని గూడూరు అప్పయ్య గారి సుబ్బరాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఒక కోటి 13 లక్షల విలువచేసే 354ట్యాబ్ లను మండలంలోని వివిధగ్రామాలలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల లో 8వ తరగతి చదివే విద్యార్థులకు అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు. సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా చదివి, చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. టి. లక్ష్మయ్య. జడ్పిటిసి రాజి. ఎంపీడీవో శ్రీధర్ నాయుడు. ఎం‌ఈఓ రవిశంకర్. మండల వైకాపా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ మహబూబ్బి.వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఏబీవీపీ రాష్ట్రష కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో జరిగిన 41వ రాష్ట్ర మహాసభలలో కడప నగరానికి చెందిన అశోక్‌ను వైవీయూ నుంచి భారత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యత రావడానికి సహకరించిన జిల్లా శాఖకు రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యా రంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయ సమస్యలు పరిష్కరించే విధంగా కూడా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర స్థాయి బాధ్యత రావడంతో నగరంలోని కార్య కర్తలు హరి, బాలాజీ, నవీన్, శంకర్ శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షన్లు తొలగింపు దుర్మార్గం

**కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



సామాజిక పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమైన చర్య అని జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ జి.ఉమాదేవి, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్రలు అన్నారు. కేవలం పెన్షన్‌లపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వికలాంగులు, వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు జగన్ సర్కార్ తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యం లో మంగళవారం సచివాలయం ఎదుట వికలాంగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 4వేల మందికి పింఛన్లు తొలగిస్తామని ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలన్నారు. పీహెచ్ పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్న సుబ్బయ్య, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, ఏపీ రైతు సంఘం నేత ప్రభాకర్‌రెడ్డి, ఏఐటీ యూసీ నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, కాంగ్రెస్ నేత తిరుమలేష్ మాట్లాడుతూ ఈనెల 30న కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో పాలకొండ్రాయ దేవస్థాన మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, ఎంఆర్‌పీఎస్ నేతలు వెంకటసుబ్బయ్య, రంగయ్య, వీహెచ్‌పీఎస్ నేతలు ఓబయ్య, నరసింహారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సుదర్శన హోమం

**కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



కడప మేయర్ కె.సురేష్‌బాబు కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కడప జిల్లా వైఎస్‌ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి పసుపులేటి సాయిదత్త కొనియాడారు. ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో కడపకు తిరిగి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి సాయిదత్త ఆధ్వర్యంలో మంగళవారం కడప గడ్డిబజార్‌లోని శ్రీలక్ష్మి సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉదయం అర్చకులు విజయ్ సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర మేయర్ సురేష్‌బాబు త్వరగా కోలుకోవాలని స్వామి వారికి పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైకాపా కడప నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, కడప నగర మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి సుబ్బమ్మ, విజయ్ కుమారి, కృష్ణవేణి, నారాయణమ్మ, లక్ష్మీ నారాయణ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా విద్యార్థులు అభివృద్ధిచెందాలి

## వైసీపీ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా॥ సుధ, ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డా॥ సుధ.

**బద్వేలు అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

నేటి తరం విద్యార్థులు పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా అభివృద్ధి చెందాలని, అందు కోసమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ట్యాబ్‌లను ఇవ్వడమే కాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు నాడు-నేడు క్రింద అనేక రకాల వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి నాగయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 343 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్య పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. నాడు-నేడు క్రింద పాఠశాలల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి, షూస్, యూనిఫాంతో పాటు పౌష్టికాహారాన్ని కూడా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, స్టేట్ డైరెక్టర్ అల్లా బకాష్, జడ్పీటీసీ వంకెల చిన్న పోలిరెడ్డి, సర్పంచ్ వంకెల జయరామి రెడ్డి, యద్దారెడ్డి, సరిటాల మౌలాలి, పుత్తా శ్రీరాములుతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యనందించడం కోసం బైజూస్ ద్వారా సాంకేతిక విద్యా విధానాలతో ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యనందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ఎండివో భానుప్రకాష్, బద్వేలు ఎంఈవో నాగన్న, గోపవరం ఎంఈవో నిమ్మకాయల చెన్నయ్య, పోరుమామిళ్ళ ఎంఈవో పి.రఘురాములు, బి.కోడూరు ఎంఈవో పి.మురళీదేవి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని, విద్యార్థులకు ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు, విద్యా సామాగ్రిని అందజేయడం జరిగిందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయనపల్లె రాంనగర్ ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.రాజశేఖర్ ఆచారి, చెన్నంపల్లె ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి, గూడెం ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తగిరి, డా॥ డి.పి.నరసింహులు, హైస్కూల్ స్టాఫ్ సెక్రటరి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జ్ హెచ్ఎం విజయకుమార్ రెడ్డి, కరిముల్లా, సిఆర్‌పి కామేశ్వరితో పాటు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కుక్కలదొడ్డి వద్ద రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని కుక్కలదొడ్డి సమీపంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని లారీ ఢీకొని ఆటో డ్రైవర్ మృతిచెందినట్లు కుక్కలదొడ్డి గ్రామస్థులు తెలిపారు. కోడూరు నుండి తిరుపతి వైపు వెళుతున్న ఆటోను ఎదురుగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడని వారు తెలిపారు. మృతుడిది రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేటకు చెందిన వ్యక్తిగా వారు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజంపేటలో ఘనంగా అయ్యప్ప మండల పూజ ముగింపు ఉత్సవాలు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త**



కడప - రేణిగుంట ప్రధాన రహదారిలోని మణికంఠ నగర్‌లో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మండల పూజ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామునే ఆలయ గురుస్వామి సత్యనారాయణ, ధర్మకర్తల మండలి ఛైర్మన్ పాల ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిహర శుతునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిని గంధంతో ప్రత్యేకంగా అలంకరించారు. 41 రోజుల పాటు మండల పూజల అనంతరం చివరి రోజున ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి వాలీబాల్ పోటీలకు సరిత ఎంపిక

**రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త**



రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న కె.సరిత సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు పిఇటి మేజర్ విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుండి 29 వరకు కేరళా రాష్ట్రంలో కొట్టాయం మహాత్మాగాంధీ యూనివర్శిటీలో జరుగుతుందని తెలిపారు. సరిత ఎంపికైన సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం అభి నందించారు.

**మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి**

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా, అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం కోరారు. మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం - దుష్ప్రభావాలు అనే అంశంపై జరిగిన అవాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయస్సులో మాదకద్రవ్యాలు వాడి జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు దీప్తి, విజయకుమారి, రోజా, పావని, అధ్యాపకులు వి.హరిశ్చంద్ర, బి.సుబ్బరాయుడు, బి.నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో గుర్రం చైతన్యాకు సన్మానం



చైతన్యను సత్కరిస్తున్న పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు.

**బద్వేలు అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

ఆర్యవైశ్యులలో కూడా అన్ని రంగాలలో ముందుకు రావాలని, అప్పుడే ఆర్యవైశ్యులకు మంచి గుర్తింపు వస్తుందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, తుమ్మలపెంట సురేష్ బాబు, కిరాణా మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు అన్నారు. గుర్రం చైతన్యాకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించి వారిని అభినందించారు. చిన్న వయసులోనే సైకిల్ యాత్ర ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ వరల్డ్ రికార్డ్ స్థాయికి చేరుకోవాలని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్బతి చక్రపాణి, వందవాశి వెంకటరమణ, దుద్యాల సత్యం, మాకం మధుబాబు, పసుపుల రవి శంకర్, కోదండరామ స్వామి దేవాలయం కమిటీ ఛైర్మెన్ పేర్ల జనార్ధన్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

**అడుగడుగునా అభినందనలు :** సైకిల్ యాత్రపై బద్వేలు నుండి జి.వి.సత్రం మీదుగా ప్రొద్దుటూరుకు వెళ్తున్న గుర్రం చైతన్యాకు జి.వి.సత్రంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నేతి నాగేంద్ర, ట్రెజరర్ మాలేపాటి వెంకటసుబ్బయ్యతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు మాలేపాటి మల్లిఖార్జున, గాదంశెట్టి కుమార్, రాజాల మాధవ, దుగ్గిశెట్టి వెంకటసుబ్బయ్య, గోవిందు, బచ్చు సుదర్శన్, ఉరిమి ప్రసాద్‌తో పాటు పలువురు ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సత్కరించి చైతన్యాను అభినందించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ వరల్డ్ రికార్డ్ సృష్టించేందుకు 50 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టి అన్ని రాష్ట్రాలలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ ముందుకెళ్తున్న గుర్రం చైతన్య యాత్ర విజయవంతం కావాలని పలువురు వారిని అభినందించి ఆశీర్వదించారు.

## సాయి లోకేష్ సహాయం మరువలేనిది

**చిట్వేలి, డిసెంబరు 27 ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ రాజంపేట ఫీడ్‌బ్యాక్ కమిటి సభ్యులు సాయి లోకేష్ సహాయం మరువలేనిదని మండల పరిధిలోని రాజుగుంట గ్రామ నివాసి అన్నారు. రమాదేవి, వారి పిల్లలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాల అనుగుణంగా మండల తహశీల్దారు మురళీకృష్ణ, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ కుమార్‌ల ఆధ్వర్యంలో తమ ఇద్దరు పిల్లల పేర్ల మీదుగా డిపాజిట్‌గానూ, తన ఖాతాకు జమ రూపంలోనూ, తమ కుటుంబానికి అందాల్సిన సుమారు 22.80 లక్షల నష్టపరిహారాన్ని అందుకున్నారు. 2018లో కువైట్ దేశంలో ప్రమాదంలో మరణించిన తమ భర్తకు అందాల్సిన బీమా మొత్తాన్ని అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన బిజెపి నాయకులు సాయిలోకేష్‌కు, గ్రామ వైసిపి నాయకులు ఎం.కనకరాజుకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామాసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల వలన నష్టపోయిన బాధిత మహిళకు ఆర్థిక సహాయం అందజేత

**సుండుపల్లె, డిసెంబరు 27 ప్రభాతవార్త**



మండలంలోని భూకబ్జాదారుల వలన నష్టపోయిన బాధిత నిరుపేద దళిత మహిళ కుటుంబానికి అండగా నిలిచి రాజంపేట పార్లమెంటు సభ్యుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 1,50,000 రూపాయలు నగదు సాయంగా మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యర్రపరెడ్డి ఆనందరెడ్డి రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అజంతారాణి,లు నాయకులు, కార్యకర్తల, సమక్షంలో అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ. కొత్తపల్లి మోహన్ రెడ్డి కరీం భాష, సర్పంచ్ రామా జయచంద్ర.ఎంపీటీసీ నాగేశ్వరావు మాజీ ఎంపీటీసీ చంద్ర నాయక్, మధుసూదన్ నాయుడు, బాబురెడ్డి ఎంపీటీసీలు. సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు రాష్ట్ర నాయకుడనని జాతికి ద్రోహం చేస్తావా..

**సుండుపల్లె, డిసెంబరు 27 ప్రభాతవార్త**



టి సుండుపల్లి డిసెంబర్28 ప్రభాతవార్త మండలంలోని బురలదిన్నె హరిజనవాడకు చెందిన గంగాపురం లక్ష్మీదేవి నిరుపేద దళిత మహిళకు ఒక 1.35 సెంట్ల భూమి అనుభవంలో ఉన్నది దానిపై రాజకీయ భూకబ్జాదారుల కన్ను పడి వారు బేరం ఆడగా దళిత మహిళ అంగీకరించక పోవడంవలన రాత్రికి రాత్రే దాదాపు 80 పైగా మామిడి చెట్లు చుట్టూ ఉన్న ఇనుపకంచెను ధ్వంసం చేసి దళితులను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది ఈ నేపథ్యంలో ప్రజాసంఘాలు పోరాట ఫలితంగా రాజంపేట నియోజకవర్గం ఎంపీ స్పందించి దళితులకు అండగా ఉంటూ తన సొంత నిధులు 1,50,000 నగదుగా వారి నష్టానికి తగ్గట్టు మామిడి చెట్లను పూడ్చి నీటి సౌకర్యం కొరకు బోరు వేయించడం చేస్తానని హామీ ఇచ్చాడు ఈ విధానాన్ని జీర్ణించుకోలేక సంఘంలో కుల సంఘాలను అడ్డం పెట్టుకొని రాష్ట్ర నాయకులు అని చెప్పుకుంటూ సంఘంలో చాలామణి అవుతూ సొంత కులానికి జరిగిన అన్యాయాన్ని ఎదిరించక తన సౌలాభ్యం కోసం తన ఆస్తులను పెంచుకోవడానికి సంపాదనకు ఆశపడి తన జాతిని నిర్వేదం చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్ ఇప్పటికైనా తన తీరును మార్చుకొని సాటి కులస్తులకు న్యాయం జరిగే విధముగా పోరాటం చేయాలని లేని పక్షంలో పేదలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఏకమై గంగాపురం లక్ష్మీదేవికి మద్దతుగా నిలబడి పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు మండలం ఇంచార్జ్ గడ్డం మహదేవ్ మాదిగ తెలిపినారు.

## విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోండి

### మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి

**పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః**



రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు అందజేస్తున్న ట్యాబు లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోదుమల్లు వారిపల్లె తలపుల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ముందు చూపుతో పేద విద్యార్తులకు ఉన్నత చదువులు కోసం ఉపయోగకరంగా ఉంటా యన్న ఉద్దేశ్యంతో ట్యాబులు పంపిణీ చేశారని వీటిని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివద్ది సంక్షే మ పథకాలు అర్హులకు అందజేయాలని కోరారు. కార్య క్రమంలో ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి , సర్పంచిలు జగన్ మోహన్‌రెడ్డి, జయలక్ష్మీదేవి, హెచ్ఎంలు ఫౌజియా బేగం విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా లోకానికి సాహితీ పుస్తకాలు వితరణ

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



విద్యార్థి దశ నుంచి సాహిత్యంపై సమాజ పోకడలపై అవగాహన కలగా లంటే మంచి పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉండాలనే దృక్పథంతో సాహితీ పుస్తకాలు వితరణ చేస్తున్నట్లు ప్రముఖ సాహితేవేత్త కల్లూరు బాల ఎల్లారెడ్డి తెలిపారు. తానే స్వయంగా రచించిన కల్లూరు బాల వేమన అక్షర జ్ఞాన సత్యాలు, సుమతి శతక పద్యాలు, పతిభక్తి మల్లమ్మ జీవిత చరిత్ర వంటి పుస్తకాలను మండల విద్యాశాఖాధికారులకు అందించారు. వారి ద్వారా ఉన్నత పాఠశాలల గ్రంథాలయాలకు పుస్తకాలు చేరే విధంగా కోరారు. మంగళవారం సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట మండలాల విద్యాశాఖాధి కారులను సంప్రదించి పుస్తకాలను అందించారు. తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలకు పుస్తకాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఎంఈవో తెలిపారు. విద్యార్థులకు సమాజానికి తోడ్పడే మంచి సాహితీ పుస్తకాలను కల్లూరు బాల ఎల్లారెడ్డి రచించారని ఎంఈవోలు ఆయనను అభినందించారు. సిద్దవటం ఎంఈవో శంకరయ్య, ఒంటిమిట్ట ఎంఈవో వెంకట సుబ్బయ్య, నందలూరు నాగిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి రాజంపేట ఎంఈవో రాజాలకు పుస్తకాలను అందించారు.

## ఆహారంలో నాణ్యత లేకపోతే ఉపేక్షించేది లేదు

### - ఏపీ ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



విద్యార్థుల ఆహార విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ జిల్లా చిన్నచౌక్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజిట్ చేయడం జరిగిందన్నారు. టిఫిన్ సరిగా ఉడకడం లేదని, మినరల్ వాటర్ లేవని, గతలో పెనాల్టీ పేరుతో రూ.20 వసూలు చేశారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆయనకు ఫిర్యాదు చేశారు. స్పందించిన విజయ ప్రతాప్‌రెడ్డి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిందని కమిషనర్ ప్రిన్సిపల్ సుకన్యకు తెలిపారు. విద్యార్థుల ఆహార విషయంలో నాణ్యత లోపించినా కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భోజనాలకు ఎటువంటి సమస్యలు వచ్చినా ఫుడ్ కమిషన్ వాట్సాప్ 9490551117, టోల్ ఫ్రీ నెంబర్ 155235కు సమాచారం తెలపాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమస్యను పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా : ఇఓ

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో మంగళవారం పంచాయతి అధికారులు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాస్టిక్ కవర్లు కలిగి ఉన్న వ్యాపారులకు భారీ ఎత్తున జరిమానాలు పంచాయతీ అధికారులు విధించారు. ఈ సందర్భంగా ఎన్నోమార్లు పంచాయతి సిబ్బంది ద్వారా నోటీసులు, ప్రకటనలు తెలిపినా వారు నిర్లక్ష్యం చేయడంతో మంగళవారం పలు దుకాణాలకు జరిమానాలు విధించామని ఇఓ రామసుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్లాస్టిక్ కవర్ల నిషేదాన్ని అమలు చేస్తుంటే రైల్వేకోడూరు పట్టణంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలు దుకాణ యజమానులకు పంచాయతి అధికారులు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి: ఎస్‌పి

**రాయచోటి రూరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**




అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు స్కూలు, కాలేజీల ప్రాంగణంలో మాదక ద్రవ్యాల వినియోగం పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ బ్యానర్లను పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి నశించిపోతుందని, శారీరక రుగ్మతలు కలిగి చిన్న వయసులో అనేక రకాలైన వ్యాధులకు గురవుతారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వీటి వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల విక్రయం జరిగితే కఠిన చర్యలు చేపడతామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించే కార్యక్రమం లో సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. హైస్కూల్లో సమీపంలో విక్రయాలు జరిగినట్లు తెలిస్తే 100కు, 14500కు సమాచారం ఇవ్వాలన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి మరువలేనిది



**ఒంటిమిట్ట డిసెంబర్27 ప్రభాతవార్త:**

మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి మరువలేనిదని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట చెరువులో చేప పిల్లల ను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మత్స్యకారులు, చేపలు పట్టే జాలర్లకు వారి సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిముఖ్యమంత్రి వారి కుటుంబంలో వెలుగు నింపారన్నారు. కార్యక్రమంలో తహిసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, వైకాపా నాయకులు గజ్జల శ్రీనివాసుల రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఎంపిటిసి నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మత్స్యశాఖ అదికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా పనులు

**ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలోని ముక్కావారిపల్లె పంచాయతీలో ఉన్న గొల్లపల్లె, అమృతవారిపల్లె గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాల పనులకు భూమి పూజ చేశారు. రూ.6లక్షల నిధులతో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించిన అనంతరం గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పంచాయతీలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా మౌలిక సదుపాయాలతో అభివృద్ధి పనులే లక్ష్యంగా అభివృద్ధికి మా కుటుంబం ఎప్పుడూ కృషి చేస్తూంటుందన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదర్, ఎంపీటీసీ అమృతాల విజయ్‌కుమార్, వార్డు మెంబర్ మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం, వైసీపీ కార్యకర్తలు రంగయ్య, వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**పులివెందుల రూరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త :**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాడా ప్రత్యేకాధికారి అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పులివెందుల మండలంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం 850 ట్యాబ్‌లను మంజూరు చేసింది. మంగళవారం పులివెందులలోని న్యాక్ బిల్డింగ్ సమీపంలోని అంకాలమ్మపేట, రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డిలచే ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల కోసం కొన్ని వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయో మనందరం చూశామన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ ప్రభుత్వం తరపున కనీస సదుపాయాలైన మంచి క్లాస్‌రూమ్స్, ప్లేగ్రౌండ్స్ అందించి మన పిల్లలు కూడా కార్పొరేట్ స్కూల్‌లో చదువులకు ఏమాత్రం తగ్గకుండా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మన ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదివి ముఖ్యమంత్రి కలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో బాగా రాణించాలి

**వేంపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త**



ట్యాబ్ అందిస్తున్న ఎంపీపీ లక్ష్మిగాయత్రి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో బాగా రాణించాలని వేంపల్లె ఎంపీపీ నల్లగారి గాయత్రి అన్నారు. మంగళవారం వేంపల్లెలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపీటీసీ భారతి, ఛైర్మన్ మోహన్‌పవార్, 17వ వార్డు మెంబరు అంజి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంపుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరం

### -కె.శ్రీనివాసరాజు

**రాయచోటి టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం స్థానిక నేతాజి సర్కిల్ దగ్గర ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన 8వ తరగతి తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసి, పిల్లలకు ట్యాబ్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ ట్యాబ్ కొనుగోలు బైజూస్ యాప్ కొరకు దాదాపు 32 వేల రూపాయలు ఒక్కొక్కటి విలువ చేస్తాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు ఇంటి దగ్గర పిల్లలు ట్యాబ్ ద్వారా పాఠ్యాంశాలను రివిజన్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా పిఆర్టియురాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సాంకేతికతను పెంపొందించుకుని, విద్యా ప్రమాణాలు పెంచుకోవచ్చున్నారు. కమిటి చైర్మన్ గౌసియా ఖానం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను తరగతి గదుల్లో విని తర్వాత ఇంటి వద్ద ఆ పాఠ్యాంశాలకు సంబందించిన వీడియోలను బైజూస్ ద్వారా చూడటం వల్ల పిల్లలకు పాఠ్యాంశాలు బాగా అవగాహన అవుతాయని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లలో బైజూస్ పాఠాలు తప్ప ఇతర అవసరాలకు ఉపయోగించవద్దని, తల్లిదండ్రులు కూడా విద్యార్థులు పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజా, షఫి, తౌఫిక్ అలీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను కలిసిన ఎన్ఆర్ఐ టీడిపి నాయకులు


**సంబేపల్లి.డిసెంబర్ 27 ప్రభాతవార్త**



ఎన్నారై టిడిపి కువైట్ కోశాధికారి ఎనుగొండ నరసింహనాయుడు రాజంపేట ఆర్గనైజింగ్ కమిటి అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు మంగళవారం హైదరాబాదులోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబును ఆయన స్వగృహం నందు కలిశారు. ఈ సందర్భంగా నరసింహనాయుడు మాట్లాడుతూ కువైట్‌లో ఎన్నారైలు పడుతున్న కష్టాలు గురించి వారు వాళ్లకు అందిస్తున్న సేవలు గురించి అక్కడ తెలుగుదేశం ఎన్ఆర్ఐ అధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు ఆద్వర్యంలో బాదుడే బాదుడు, ఇదేమి కర్మ మన రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ప్రజలను ఏవిధంగా మభ్యపెట్టి మోసం చేశాడు అనే కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నామని తెలియజేశారు. అలాగే రాజంపేట రాయచోటి నియోజకవర్గాలపై దృష్టి పెట్టి ఒక సంవత్సరం ముందే నాయకులు జాబితాను రిలీజ్ చేయాలని అలా చేసిన ఎడల ప్రజల్లో ఆయోమయం లేకుండా ఉంటుంది. 2024లో తెలుగుదేశం పార్టీ బంపర్ మెజార్టీతో గెలిచే అవకాశాలుంటాయని లోకేష్‌బాబు తెలియజేశారని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు లోకేష్‌బాబుకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి మహా పాదయాత్రగా తరలిన భక్తులు


**చిట్వేలి, డిసెంబరు 27 ప్రభాతవార్త**



పుణ్యక్షేత్రమైన పెంచలకోన శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధికి 4వ మహా పాదయాత్రగా భక్తులు తరలివెళ్లారు. మంగళవారం చిట్వేలి మీదుగా పుల్లంపేట మండల పరిధిలోని దేవరకొండ శ్రీకనక రుద్రమ్మ దేవస్థాన సమీపంలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి పివిజి పల్లె, రామసముద్రం పంచాయతి పరిధిలోని కమిటి సభ్యుల సమక్షంలో పెద్దఎత్తున భక్తులు కళ్యాణోత్సవం విగ్రహాలకు ఊరేగింపు నిర్వహిస్తూ మహాపాదయాత్రగా పెంచలకోన నరసింహస్వామి సన్నిధికి తరలివెళ్లారు. ప్రధాన వీధుల్లోని చిట్వేలి గ్రామ ప్రజలు స్వామి అమ్మవార్లకు హారతులు పట్టారు.

## ట్రాఫిక్ పై అవగాహన కల్పించిన విద్యార్థులు

**బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త :**



ట్రాఫిక్ పై అవగాహన లేక ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తున్నాయని, ట్రాఫిక్‌పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని గాండ్ల వీధిలో ఉండే శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠ శాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ట్రాఫిక్ పై అవగాహన కల్పించేందుకు పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాలా మంది వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన లేకపోవడం వలన ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమం లో కో-ఆర్డినేటర్ మురళీధర్, మణికంఠ పాల్గొనగా ఏజీఎం రమణయ్య కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.